## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151


# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 64 ఆదివారం, జూన్ 2, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8

# ముచ్చటగా మూడోసారి...

### నరేంద్ర మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధాని అయ్యే అవకాశాలు బలంగా ఉన్నాయని ఎగ్జిట్ పోల్స్ అంచనా

న్యూఢిల్లీ: రెండున్నరల నెలల పాటు సుదీర్ఘ కాలం సాగిన లోక్‌సభ ఎన్నికల ఘట్టం ముగిసి ఎన్నికల ఫలితాలు వెలువడే ఉద్విఘ్న ఘట్టం మరికొద్ది గంటల్లో ఆవిష్కృతమవుతున్న తరుణంలో "ఎగ్జిట్ పోల్స్" ఫలితాలు మరింత ఆసక్తిని రేపాయి. 'ఎన్డీయే'కు 400 సీట్లు పైమాటేనంటూ కమలనాథులు విస్తృత ప్రచారం సాగించినప్పటికీ మెజారిటీ సర్వేలు ఆ లెక్కను ధ్రువీకరించలేదు. సొంతంగా 370 సీట్లు గెలుచుకుంటామని బీజేపీ కుండబద్ధలు కొట్టినా ఐదుకు పైగా ఎగ్జిట్ పోల్స్ గణాంకాలు ఆ సంఖ్యకు కాస్త దగ్గరగానే వచ్చి ఆగాయి. ఎన్డీయే గెలుపొందే సీట్ల ఆధారంగా నరేంద్ర మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధాని అయ్యే అవకాశాలు బలంగా ఉన్నాయని మాత్రం అంచనా వేశాయి. దక్షిణాది రాష్ట్రాల్లో ఈసారి బీజేపీ దూకుడు పెరగనుందని, బెంగాల్, ఒడిశాలో బీజేపీ గణనీయంగా ఎంపీ సీట్లు రాబట్టుకోనుందని, ఢిల్లీలోనూ బీజేపీ దాదాపు క్లీన్‌స్వీప్ చేసే అవకాశాలున్నాయని సర్వేలు తేల్చాయి.

## 362 నుంచి 392

ఆరు ఎగ్జిట్ పోల్స్ మొత్తంగా ఎన్డీయేకు 357 సీట్లు రావచ్చని అంచనా వేశాయి. 'ఇండియా' కూటమి 148 సీట్లు గెలుచుకుంటుందని, బీజేపీ సొంతంగా 327 సీట్లు గెలుచుకుంటుందని తెలిపాయి. ఎన్డీయేకు గరిష్ఠంగా 362 నుంచి 392 సీట్ల వరకూ రావచ్చని "జన్ కీ బాత్" ఎగ్జిట్ పోల్ తెలిపింది. విపక్ష కూటమి 141-161 సీట్లు రాబట్టుకుంటుందని జోస్యం చెప్పింది. "ఇండియా న్యూస్-డి డైనమిక్స్" అంచనా ప్రకారం ఎన్డీయే 371 సీట్లు, ఇండియా కూటమి 125 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేసింది. ఎన్డీయేకు వచ్చే సీట్లు 281 నుంచి 350 వరకూ ఉంటుందని, ఇండియా కూటమికి 145 నుంచి 201 సీట్లు రావచ్చని "దైనిక్ భాస్కర్" తెలిపింది. దాదాపు అన్ని పోల్స్ అటు దక్షిణాదిలోనూ, బెంగాల్‌లోనూ ఎన్డీయే మరింత మెరుగుపడినట్టు ఏకగ్రీవంగా తేల్చిచెప్పాయి.

## రాష్ట్రాల వారిగా...

ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పొత్తు ఎన్డీయేకు కలిసి రానుందని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ తేల్చిచెప్పాయి. ఏపీలో 18 నుంచి 25 సీట్లను ఎన్డీయే గెలుచుకోనుందని అంచనా వేశాయి. కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో దానిని సీట్లుగా మలుచుకోవడంలో వెనుకబడిందని, బీజేపీ అక్కడ ఘనవిజయం సాధించనుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. కర్ణాటకలో బీజేపీ 18 నుంచి 25 సీట్లు గెలుచుకోనున్నట్టు తేల్చాయి. తెలంగాణలోనూ ఇదే పరిస్థితి ఉండవచ్చని, మొత్తం 17 సీట్లలో సగం బీజేపీ ఎగరేసుకుని వెళ్తుందని అంచనా వేశాయి. తమిళనాడులోనూ బీజేపీ ఒకటి రెండు సీట్లతోనూ, కేరళలో ఒక సీటుతోనూ ఖాతా తెరుస్తుందని జోస్యం చెప్పాయి.



# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంపై కేసీఆర్‌కు గౌరవమే లేదు..

**తెలంగాణ గేయం రూపకల్పన పూర్తి బాధ్యత అందెశ్రీదే**

**డిమాండ్‌తోనే బీర్లకు కొరత.. విత్తనాల లోటు లేనే లేదు**

**లోక్‌సభ ఫలితాలు వంద రోజుల పాలనకు రెఫరెండమే!**

**వేడుకలకు సోనియా రాకపోతే వీడియో సందేశం**

**మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, జూన్ 1 : "సమ్మక్క, సారక్క, జంపన్నలను చంపినవారిగానే కాకతీయ రాజులను నేను చూస్తా. పన్నులు చెల్లించబోం అని అన్నందుకు ఆ గిరిజన యోధులపై దాడి చేసి హతమార్చారు. రుద్రమదేవి హయాం వరకు కాకతీయ సామ్రాజ్యాన్ని రెడ్డి సామంతులు కాపాడారు. ప్రతాపరుద్రుడు వచ్చాక పద్మనాయకులను చేరదీశాడు. వారు చేయివ్వడంతో ఆ సామ్రాజ్యం పతనమైంది" అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. భారత ప్రభుత్వం సారనాథ్ స్థూపం నుంచి అశోక చక్రాన్ని స్వీకరించిందని.. ఇది ధర్మాన్ని చాటుతుందని పేర్కొన్నారు. తెలంగాణ చిహ్నం మార్పునకు కేంద్రం అనుమతి తీసుకుంటాం అని చెప్పారు. "రాష్ట్ర చిహ్నానికి సంబంధించి కళాకారులు కొన్ని నమూనాలిచ్చారు. వాటిపై చర్చలు జరుగుతున్నాయి. చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీలో చర్చకు పెడతాం. చిహ్నంలో కాకతీయ కళాతోరణం ఉండేదీ, లేనిదీ ప్రజలే నిర్ణయిస్తారు. సూచనలు, అభ్యంత రాలుంటే బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వానికి నివేదిం చవచ్చు" అని అన్నారు. శనివారం తన నివాసంలో మీడియాతో సీఎం రేవంత్ చిట్‌చాట్‌గా మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల నిర్వహణ తనకు దక్కిన జీవిత కాలపు అవకాశమని సీఎం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో వీటిని నిర్వహించడం, అందరినీ భాగస్వాములు చేయడం అదృష్టమన్నారు. అమరుల స్థూపాన్ని రూ.వెయ్యి కోట్లతో కట్టాలని మొదట డిమాండ్ చేసింది తానేనన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం అంటే కేసీఆర్‌కు కనీస గౌరవం లేదని రేవంత్ మండిపడ్డారు. భారత్ కంటే ఒక రోజు ముందు పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొన్నట్లు.. రాష్ట్ర ప్రభుత్వం కంటే ముందు కేసీఆర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారని ఎద్దేవా చేశారు. దశాబ్ది వేడులకు రాని ఆయన అసెంబ్లీకి వస్తారంటే ఎవరు నమ్ముతారని అన్నారు. అమర వీరులన్నా, అమరుల స్థూపం అన్నా కేసీఆర్‌కు ఎందుకంత ద్వేషమని ప్రశ్నించారు. అమరుల స్థూపం వద్దకు వెళ్లేందుకు, పరేడ్ గ్రౌండ్, ట్యాంక్‌బండ్ కార్యక్రమాలకు, సోనియాగాంధీని ఆహ్వానించేందుకూ ఎన్నికల సంఘం అనుమతి తీసుకున్నట్లు సీఎం తెలిపారు. నిబంధనలు కేసీఆర్, కేటీఆర్‌కు వేరేలా ఉంటాయా? అని వ్యాఖ్యానించారు. ఉద్యమంలో కేసీఆరే ఉండాలి.. ఆయన గురించే చర్చించాలా? అని నిలదీశారు. జయ జయహే తెలంగాణ గేయం రూపకల్పన బాధ్యతను దానిని రాసిన, పాడిన అందెశ్రీకే అప్పగించామని సీఎం స్పష్టం చేశారు. సంగీత దర్శకుడు మొదలు మొత్తం బృందాన్ని ఆయనే ఎంచుకున్నారని చెప్పారు. ఆ గీతం.. బృందగానంతో సాగుతుందని, వాయిద్యకారుల్లో బెంగాలీలు, మలయాళీలూ ఉండొచ్చనని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా మరో పదేళ్లు పొడిగించాలన్న కొందరు నేతల డిమాండ్‌పై స్పందిస్తూ.. రాష్ట్రం ఏర్పడిన మూడేళ్లకే ఏపీ ప్రభుత్వం వారికి సంబంధించినవన్నీ తెలంగాణకు అప్పగించేసి వెళ్లిపోయిందన్నారు.

# ఎగ్జిట్ పోల్స్ ను మించి ఎన్నికల ఫలితాలు ఉండబోతున్నాయి: సజ్జల

**వైసీపీ విజయంలో ఎలాంటి సందేహం లేదని స్పష్టీకరణ**



ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఈ సాయంత్రం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ పై స్పందించారు. అంచనాలను అందుకోవడం కంటే కూడా, తమ పార్టీకి సానుకూల ఒరవడి కనిపిస్తోందని అన్నారు. ఎగ్జిట్ పోల్స్ ను మించి ఎన్నికల ఫలితాలు ఉండబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి ఉత్తరాదిన సీట్లు తగ్గుతాయి కాబట్టి, దక్షిణాదిన పెరుగుతాయని ఓ ప్రచారం జరుగుతోందని... దీనికి సంబంధించిన సర్వేలు, విశ్లేషణలు అందరం చూస్తున్నామని తెలిపారు. అందువల్ల ఎగ్జిట్ పోల్స్ పై ఆ ప్రభావం కొంతమేర ఉన్నట్టు అర్థమవుతోందని సజ్జల పేర్కొన్నారు. లోక్ సభ ఎగ్జిట్ పోల్స్ లో ఎవరికి ఆధిక్యత ఉంటే, అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వారిదే హవా ఉంటుందని జాతీయ మీడియా సంస్థల ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయని అన్నారు. అయితే, ఈ ఐదేళ్లలో ఓ కుటుంబంలో మహిళ కేంద్రబిందువుగా ఆమెకు అన్ని రకాల ప్రయోజనాలు నేరుగా అందిస్తున్నామని, దీని ప్రభావం బలంగా ఉంటుందనే విషయం ఓటింగ్ శాతం ద్వారా వెల్లడైందని సజ్జల వివరించారు. మరోవైపు... తమదే విజయం అని కూటమి రచ్చ చేస్తోందని, వారి హంగామా ముందు సైలెంట్ ఓటింగ్ అంశం బయటికి రాలేదేమో అనిపిస్తోందని వెల్లడించారు. ఎగ్జిట్ పోల్స్ కంటే మెరుగైన ఫలితాలే కౌంటింగ్ రోజున రానున్నాయని మా నమ్మకం అని సజ్జల స్పష్టం చేశారు. వైనాట్ 175 అని తాము అంటున్నామని, ఎందుకలా అనేదానికి తమ వద్ద అనేక కారణాలు ఉన్నాయని, ఆ దిశగా తమను అడ్డుకోలేకపోతే అందుకు కూటమి పార్టీలే సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. తమను వ్యతిరేకిస్తున్న వాళ్ల గొంతుక బలంగా ఉందని, దానికి తోడు అన్ని పార్టీలు కలిశాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల మధ్య తాము గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసి ముందుకు వెళ్లడం అనేది పెద్ద ఘనతగానే భావిస్తామని చెప్పారు. చంద్రబాబు కూడా ఎన్నికల ప్రచారం చివరిలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి మాట్లాడ్డానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని, మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల గురించి ఎందుకు చెప్పుకోలేకపోయాడో చంద్రబాబే జవాబు చెప్పాలని అన్నారు. జగన్ మాత్రం తాము ఇంతకాలం చేస్తూ వచ్చిన పాలన గురించి ప్రచారం చేయడానికే కట్టుబడి ఉన్నాడని వివరించారు. 2014లో ఇదే కూటమి వచ్చినా హామీలు అమలు చేయలేకపోయారన్న విషయాన్ని జగన్ తన ప్రచారంలో ఎత్తిచూపారని వెల్లడించారు. అందుకే వైసీపీ ధైర్యంగా ప్రజలను ఓటు అడగ్గలిగిందని, రేపు ఎన్నికల ఫలితాల్లో ఆ విషయం స్పష్టంగా కనిపిస్తుందని సజ్జల పేర్కొన్నారు.



# మీరు నిర్వహించే దశాబ్ది వేడుకల్లో పాల్గొనడం లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ లేఖ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే వేడుకల్లో బీఆర్ఎస్ పాల్గొనడం లేదని వెల్లడించారు. తెలంగాణ అస్తిత్వాన్ని అవమానిస్తున్న కాంగ్రెస్ పోకడలను నిరసిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అవతరన సుదీర్ఘ ప్రజా పోరాట ఫలితమని, అమరుల త్యాగాల పర్యవసానమనీ కాకుండా.. కాంగ్రెస్ దయాభిక్షగా ప్రచారం చేస్తున్న ఆ పార్టీ భావ దారిద్ర్యాన్ని నిరసిస్తున్నానని చెప్పారు. ఇకనైనా వైఖరిని మార్చుకుని సంక్షేమానికి పాటుపడాలని సూచించారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో 369 మంది ముక్కుపచ్చలారని యువకులను కాల్చి చంపిన కాంగ్రెస్ దమననీతికి సాక్ష్యమే గన్‌పార్క్ అమరవీరుల స్థూపమని కేసీఆర్ తెలిపారు. ఆ స్థూపాన్ని కూడా ఆవిష్కరించుకోనివ్వకుండా అడ్డుపడిన కాంగ్రెస్ కర్కశత్వం తెలంగాణ చరిత్ర పుటల్లో నిలబడిపోయిందని అన్నారు.

# గన్నవరం చేరుకున్న చంద్రబాబు... సీఎం, సీఎం అంటూ హోరెత్తించిన టీడీపీ శ్రేణులు



జూన్ 4న ఓట్ల లెక్కింపు నేపథ్యంలో, టీడీపీ అధినేత చంద్రబాబు నేడు హైదరాబాద్ నుంచి ఉండవల్లి నివాసానికి తిరిగొచ్చారు. ఎగ్జిట్ పోల్స్ విడుదలైన నేపథ్యంలో ఉత్సాహంతో ఉన్న టీడీపీ శ్రేణులు గన్నవరం ఎయిర్ పోర్టులో చంద్రబాబుకు ఘనస్వాగతం పలికాయి. సీఎం, సీఎం అంటూ నినాదాలతో టీడీపీ నేతలు, కార్యకర్తలు హోరెత్తించారు. అటు, పార్టీ ప్రధాన కార్యాలయం ఎన్టీఆర్ ను భవన్ ను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. కాగా, చంద్రబాబుకు స్వాగతం పలకడానికి ఎయిర్ పోర్టుకు వచ్చిన వారిలో కొల్లు రవీంద్ర, దేవినేని ఉమా, యార్లగడ్డ వెంకట్రావు, కాగిత కృష్ణప్రసాద్, బోడె ప్రసాద్ తదితరులు ఉన్నారు. వారందరికీ అభివాదం చేస్తూ చంద్రబాబు ఉండవల్లి నివాసానికి వెళ్లారు.

# గురుకుల విద్యాలయం సుందరీకరణ కోసం కలర్స్ అందజేత చేసిన

## టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)

జన సముద్రం న్యూస్ కరీంనగర్ జూన్ 1 రిపోర్టర్ సతీష్ పల్లె కరీంనగర్ అలుగునూర్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటి సెంట్రల్ ఆఫ్ ఎక్సెన్స్ (సి ఓ ఈ) విద్యాలయం సుందరీకరణ కోసం కలర్స్ కావాలని ప్రిన్సిపల్ దేవేందర్ రెడ్డి కోరగా శనివారం సుమారు 5 వేల రూపాయల కలర్స్ నువైస్ ప్రిన్సిపాల్ రామ్ సింగ్ చేతికి తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ)రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ (ప్రభు) అందజేశారు.ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ ఐదో తరగతి నుండి ఇంటర్ సెకండియర్ వరకు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటి లో చదువుకొని సమాజంలో మంచి కళాకారుడిగా, సామాజిక కార్యకర్తగా, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారణంగా అన్ని రంగాలను ఉన్నతంగా తీర్చిదిద్దిన సొసైటీకి అరుణపడి ఉంటానని తెలియజేస్తూ, గురుకుల విద్యాసంస్థలలో చదివిన ప్రతి పూర్వ విద్యార్థి కూడా బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గంలో పే బ్యాక్ ( టైం / టాలెంట్ / ట్రెజరీ)ఇస్తూ రుణం తీర్చుకోవాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జనరల్ గురుకులాల్లో చదివిస్తున్నటువంటి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అందరు కూడా ఆయా పాఠశాల కళాశాల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారునేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు కాలేజీలో ప్రారంభం అయినవి కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ జనరల్ గురుకులాలలో చదివిస్తున్నటువంటి తల్లిదండ్రులు తమ పిల్లలను సకాలంలో కళాశాలలకు పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు



# కృష్ణరాజు, స్వర్ణకుమారి కుమారులకు కౌశిక్, కార్తీక్ కు మార్పు స్వచ్ఛంద సంస్థ 5000/- చేయూత

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జూన్ 1:- మండలంలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన నల్లమల్ల చంద్రావు, నల్లమల్ల మాణిక్యం, నల్లమల్ల కృష్ణరాజు, నల్లమల్ల స్వర్ణకుమారి, వారితో పాటు మరో ఇద్దరు హైదరాబాదు నుండి విజయవాడ వెళు తుండగా కోదాడ దగ్గర రోడ్ యాక్సిడెంట్లు మృతి చెందగా బోనకల్ మనం రిపోర్టర్ మంద సత్యానందం, ద్వారా విషయం తెలుసుకున్న వైరా పట్టణానికి చెందిన మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, వారు నిరుపేద కుటుంబం అయినందువలన శనివారం గోవిందపురం గ్రామంలో వారి ఇంటిదగ్గర నల్లమల్ల కౌశిక్, కార్తికుల కు మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత, మాట్లాడుతూ... ఒకే కుటుంబంలో ఆరుగురు చనిపోవడం చాలా బాధాకరమని, మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి కౌశిక్, కార్తీక్ మరో ఇద్దరు పిల్లలను సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమాజం పట్ల బాధ్యతగా ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు, శ్రేయోభిలాషులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సెక్రెటరీ కోట కాటయ్య, వైయస్సార్ పార్టీ నాయకులు ఇరుగు జానేష్, బిఆర్ఎస్



నాయకులు జెట్టెం వీరబాబు, మనం రిపోర్టర్ మందా సత్యానందం, కొత్తపల్లి జాను వారి కుటుంబ సభ్యులు, నల్లమల్ల పరుశురాం, నల్లమల్ల రమేష్, కిట్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా టిజేయు జిల్లా లీగల్ అడ్వైజర్ రహీం జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ లీగల్ అడ్వైజర్,అంజుమన్ కమిటీ అధ్యక్షులు ఎం.ఎ రహీం జన్మదిన సందర్భంగా శనివారం రోజున వారి నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యునియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహమాన్,షేక్ రషీద్,శ్రీనివాస్,రమేష్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం

జనసముద్రం వార్తలు జూన్ 1 మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి అరకల.అనిల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అంబేద్కర్ నగర్ నోబుల్ స్కూల్ ఎదురుగా ఉన్నటువంటి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అరకల అనిల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తిశ్రద్ధలతో ఎంతో నియమనిష్టలతో శ్రీ ఆంజనేయస్వామి మాల ధరించి స్వాములు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్థానిక భక్తులు.ప్రజలు పాల్గొన్నారు



## వడదెబ్బతో వ్యక్తి మృతి గానుగబండలో విషాద ఛాయలు




తుంగతుర్తి ప్రతినిధి జూన్ 1 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో ఇటీవల కొట్టిన ఎండ తీవ్రతకు పోలేపాక ఉప్పలయ్య తండ్రి రామయ్య 56 సంవత్సరాలు వయస్సు గ్రామం గానుగుబండ మండలం తుంగతుర్తి జిల్లా సూర్యాపేట ఇటీవల ఎండ తీవ్రత తో చనిపోవడం జరిగింది... ఈయనకు భార్య వెంకటమ్మ ఇద్దరు కుమార్తెలు పుష్పలత ప్రేమలత ఒక కుమారుడు నాగరాజు ఉన్నారుప్రభుత్వం వెంటనే ఇతనికి ఎక్స్గ్రేషియా చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో వారి బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్: కలెక్టర్ హనుమంతు



యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.01)జనసముద్రం న్యూస్ చౌటుప్పల్ లోని ఎరువులు, విత్తనాల దుకాణంలో జిల్లా కలెక్టర్ హనుమంతు తనిఖీలు నిర్వహించారు.నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై పీడీ చట్టం అమలు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.నిల్వ ఉన్న 3,200 పత్తి విత్తనాల ప్యాకెట్లు,వరి విత్తనాల సంచులను పరిశీలించారు.దుకాణం లైసెన్స్ దస్త్రాలన్నీ తనిఖీ చేశారు.జిల్లాలో ఎక్కువగా పత్తి,వరి సాగు చేస్తున్నారని,రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నామన్నారు.



## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారి

వెల్దండ,జూన్,02(జనసముద్రం న్యూస్) వెల్దండ మండలంలోని పలు విత్తనాల షాప్ లలో తనిఖీలు నిర్వహించారు స్థానిక ఎస్ ఐ రవి కుమార్,మరియు మండల అగ్రికల్చర్ అధికారి మంజుల,ఈ సందర్భంగా ఎస్ ఐ రవి కుమార్,మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మకూడదని రైతులకు సరైన రసీదులు అందించాలని ప్రతిరోజు స్టాకు బోర్డు కనబడేలా పెట్టాలని షాపులో అందుబాటులో ఉన్న అన్ని విత్తనాలు ఎంత క్వాంటిటీలో ఉన్నావో నమోదు పరచాలని తెలియజేసారు అనంతరం అగ్రికల్చర్ అధికారి మంజుల,మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని అన్నారు,విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల సంతకాలు బిల్లుల పైన తీసుకుని కచ్చితంగా రసీదు ఇవ్వాలని అన్నారు,స్టాక్ రిజిస్టర్ నందు స్టాక్ వివరాలు ప్రతిరోజు నమోదు చేయాలి,అలాగే బ్లాక్ బోర్డ్ పైన విత్తనాల రేటు మరియు స్టాక్ వివరాలు ప్రతిరోజు నమోదు చేయాలి,విత్తనాలను ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అందించాలని అన్నారు



## కొమ్మిడి రాకేష్ రెడ్డి మంజుల దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం

జన సముద్రం న్యూస్ జమ్మికుంట జూన్ 1రిపోర్టర్ సతీష్ పల్లె కొమ్మిడి రాకేష్ రెడ్డి మంజుల దంపతుల వివాహ దినోత్సవ సందర్భంగా జమ్మికుంట స్పందన అనాథ శరణాలయంలో పోతర వెన సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు అన్నదానం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దుల ప్రశాంత్, మేకల శ్రావణ్ పోతరవేన అనిల్, మర్రి అజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ గారు భారీ మెజారిటీతో గెలవాలని కరీంనగర్ నుండి కొండగట్టుకు స్వాములతో పాదయాత్ర చేపట్టిన గాలిపెల్లి కుమార్

జన సముద్రం న్యూస్ కరీంనగర్ జూన్ 1 :రిపోర్టర్ సతీష్ పల్లె జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు భారీ మెజారిటీతో పిఠాపురంలో ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కు చెందిన పవన్ కళ్యాణ్ గారి వీరాభిమాని గాలి పెల్లి కుమార్ 10 మంది హనుమాన్ స్వాములతో కరీంనగర్ కరీంనగర్నుండి కొండగట్టు వరకు పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పిఠాపురం కు, పవన్ కళ్యాణ్ సేవలు ఎంతో అవసరం అన్నారు. ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ గారు భారీ మెజారిటీతో గెలవాలని కొండగట్టు అంజనేయ స్వామి సన్నిధికి పాదయాత్ర చేపట్టినట్టు తెలిపారు. కరీంనగర్ నుండి ప్రారంభమైన యాత్ర కొండగట్టు వరకు సాగుతుందని, దేవాల యంలో అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.



## బొడ్రాయి మొదటి వార్షికోత్సవ వేడుకలు

మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ (సురేష్ మెంతినీ )శనివారం 1 జూన్ 2024..గంగారం మండలం గంగారం గ్రామం లోని పొడుగువారి గుంపు లో బొడ్రాయి మొదటి వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం 4 గంటల కు అంగరంగ వైభవంగా పచ్చని తోరణాలు పందిళ్ళు మధ్య భక్తి శ్రద్దల తో ప్రారంభమయ్యాయి ఈ వార్షికోత్సవ వేడుకలో పొడుగువారి గుంపు లోని అన్ని కుటుంబాలు పాల్గొంటున్నాయి అయ్యగారు శ్రీ సునారి వెంకటేశ్వర్లు గారు ఈ వేడుక ను దగ్గరుండి నిర్వహిస్తున్నారు వారు చెప్పిన వివరాల ప్రకారం బొడ్రాయి కార్యక్రమాలు శనివారం 4గంటల కు గణపతి పూజ తో ప్రారంభమయి స్వస్తి పుణ్య వాచనం మాతృ కల పూజ అభిషేకం నవగ్రహ హోమం అష్టదిగ్బంధనం భలి హరణం కార్యక్రమం ఆదివారం తెల్లవారు జామున ఉంటుందని ఈ కార్యక్రమం లో పొడు గువారి గుంపు పూజారులు గా కల్తీ అనంతరావు పోడుగు సురేష్ భిక్షపతి పులసం లశ్మయ్య కన్నయ్య పాపయ్య పర్శక వెంకన్న విష్ణు చింత బాలయ్య అశోక్ అనిల్ అఖిల్ సిద్దబోయిన సందీప్ స్వామి సమ్మక్క పుల్లక్క వెంకటమ్మ ఇంక తదితరులు కార్యక్రమం లో పాల్గొన్నారు



## కొండమడుగులో హనుమాన్ జయంతి సందర్భంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి అరిగే పోచయ్య ముదిరాజ్,మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య ముదిరాజ్,సింగిల్ విండో మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు బండమీది శ్రీరామ్ గౌడ్,శ్రీకాంత్ గౌడ్ గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.





## కన్నుల పండుగగా పాటిమీది ఆంజనేయస్వామి ఆలయంలో జయంతి వేడుకలు

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్ 1బీ హుజురాబాద్ లోని పాటిమీది ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి కన్నుల పండుగ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, మరియు కౌన్సిలర్లు, అలాగే మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి తిరుమల అయ్యగారు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.



## తుంగతుర్తి లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 1 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా తుంగతుర్తి మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయములో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం హనుమాన్ చిత్రపటంతో వీధుల గుండా జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు శేషు శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో.... ఎనగందుల సంజీవ, ఓరుగంటి సత్యనారాయణ ముత్యాల వెంకన్న మల్లయ్య ఎల్లబోయిన బిక్షం ఎల్లబోయిన శ్రీను పెదబోయిన అజయ్ నారాయణదాసు నాగరాజు నారాయణదాసు నరసయ్య వెంకట రామ నరసయ్య పెండెం రామ్మూర్తి తల్లాడ శీను పులి పంపుల సైదులు మల్లెపాక సాయిబాబా , రామ్ రెడ్డి, మహిళా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆడబిడ్డ చదువుకు అండగా నిలిచిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్

వెల్దండ,జూన్,02(జనసముద్రం న్యూస్)కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన ప్రజ్ఞశ్రీ,%ణ/ా% శేఖర్ కి ఇద్దరు అమ్మాయిలు అవ్వడంతో పెద్ద అమ్మాయి ప్రజ్ఞాశ్రీ,ని పై చదువులు చదివించడం కొరకు ఆర్థిక స్థోమత లేక పోవడంతో తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్,ని సంప్రదించగా వెంకటేష్ వెంటనే స్పందించి హైదరాబాదులోని ఆకాష్ జూనియర్ (ప్రైవేట్) కళాశాల యాజమాన్యంతో మాట్లాడి కళాశాలలో చేర్పించి అమ్మాయి పై చదువులకు ఉప్పల వెంకటేష్ సహకరించారు,ఈ సందర్భంగా అమ్మాయి తండ్రి శేఖర్, మాట్లాడుతూ మా అమ్మాయి చదువుకు సహకరించిన ఉప్పల వెంకటేష్ కు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ మిత్రమండలి సభ్యులు బిఆర్ఎస్ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, ఉపాధ్యక్షుడు నాగరాజు, భాస్కర్ ,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి సుబ్రహ్మణ్యం జూన్.1. పామర్రు మండలం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నందు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా,నిర్వహించారు.తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా మారిన అభయాంజనేయ స్వామి దేవస్థానం. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్న కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం లో వర్ధినీడి కపిరాజు, వర్ధినీడి నాగేశ్వరి, వర్ధినీడి పవన్ కుమార్, ఆకుల సుబ్రహ్మణ్యం, పిన్ని శెట్టి నాగేశ్వరరావు, అడపా లావణ్య నాగ దుర్గ, ఆకుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు



# బట్టుపల్లి శ్రీను ఆశయ సాధన తో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి

### - ఎండి జహంగీర్ (సిపిఎం జిల్లా కార్యదర్శి)





యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-అమరజీవి భువనగిరి పట్టణ మాజీ కార్యదర్శి,సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బట్టుపల్లి శ్రీనివాస్ 13వ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు.శనివారం సింగన్నగూడెం చౌరస్తాలో బట్టుపల్లి శ్రీనువాస్ 13వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన వర్ధంతి సభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బట్టుపల్లి శ్రీనివాస్ ప్రజా జీవితంలో నిరంతరం ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తిగా ప్రజల హృదయాల్లో నిలిచారని స్థానికంగా ఇల్లు,ఇళ్ల స్థలాల కోసం ఆమరణ నిరాహార దీక్షతోపాటు ప్రజలు ఎక్కడ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే వెంటనే స్పందించి సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాల నిర్వహించిన నాయకుడని వారు అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భటంగా నిర్మించిన డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇప్పటికీ నిర్మాణం పూర్తికాక అరకోర వసతులతో ఉన్నాయని లబ్ధిదారులను ఎంపిక చేసిన ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం,డ్రైనేజీ సౌకర్యం కల్పించి ప్రజలకు ఇండ్లను అప్పగించవలసిన బాధ్యత ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని వారు అన్నారు.అదేవిధంగా బట్టుపల్లి శ్రీనివాస్ ఆశయ సాధన కోసం స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి రానున్న రోజులలో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని వారు పిలుపునిచ్చారు.వీరితో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ గతంలో పేద ప్రజలకు ఇల్లు స్థలాలు ఇవ్వాలని బట్టుపల్లి శ్రీనివాస్ చేసిన పోరాటం ఫలితంగా అనేకమందికి ఇంట్లో ఇళ్ల స్థలాలు ఇచ్చిన పట్టా కాగితాలు ఇవ్వకపోవడం గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అదేవిధంగా సిపిఎం పార్టీ నిర్మాణంలో ప్రజాసంఘాలను ఏర్పాటు చేయడంలో బట్టుపల్లి శ్రీనివాస్ పాత్ర గొప్పదని వారు కొనియాడారు.ఈ నేపథ్యంలో బట్టుపల్లి శ్రీనివాస్ ఆశయ సాధన కోసం నేటితరం యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజా పోరాటాల్లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.వీరితో పాటు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దాసరి పాండు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ,గడ్డం వెంకటేష్,పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గద్దె నరసింహ,గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు,దండు గిరి,ఓవల్దాస్ అంజయ్య, అనాజిపురం మాజీ సర్పంచ్ ఎదునూరి మల్లేష్,ఎంపీటీసీ గునుగుంట్ల శ్రీనివాస్,సంగు వనిత,కోలుపుల కృష్ణ,దండు పద్మారావు,దండు యాదగిరి,బ్రహ్మం,రవి కొలుపుల వివేక్,చింతల శివ,బాలమని, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీకి కారు మబ్బులు లా... కమ్ముకుపోతున్న అధికార యంత్రాంగాలు

**ఈ నెల రోజులు వైసీపీ బాగా ఇబ్బంది పడింది..**

**అధికార పార్టీలో ఉన్నప్పుడు తీసివేసిన ఆఫీసర్లను గవర్నమెంట్ అధికారులుగా నిర్ణయించడం...?? మంత్రులంతా మేకపోతు గాం బీర్యం చూపించడం.**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 1 జనసముద్రం న్యూస్ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటేవైసీపీది సేమ్ టిడిపి పరిస్థితి. గత ఎన్నికల్లో అధికార పార్టీగా ఉన్న టిడిపి కోరుకున్నట్టు ఒక్క పని కూడా జరగలేదు. ఎలక్షన్ క్యాంపెయిన్ మొత్తం వైసిపి చెప్పినట్టే జరిగింది. అధికారుల మార్పు ఆ పార్టీ సిఫారసుల మేరకే జరిగింది. పోలింగ్ కూడా వారికి లబ్ధి చేకూరేలా నిర్వహించారు. చంద్రబాబుపై కేంద్ర పెద్దల ఆగ్రహాన్ని నాడు జగన్ సద్వినియోగం చేసుకున్నారు. అయితే ఇప్పుడు అదే పరిస్థితి జగన్ కు ఎదురయింది. చివరకు ఈసీ నిర్ణయాలపై కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. ఒక్కటంటే ఒక్కటి కూడా అనుకూలంగా లేదు. చివరకు పోలింగ్ నాడు సహకరిస్తారనుకున్న యంత్రాంగం ఎదురు తిరిగింది. ఎంత దాకా పరిస్థితి వచ్చిందంటే.. నిన్నటి వరకు పోలీస్ శాఖకు ఆదేశాలు ఇచ్చిన సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వారిపై.. అదే పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసినంత దాకా. దీంతో వైసీపీ నేతలకు మైండ్ బ్లాక్ అవుతోంది. రేపు అన్నది ఒకటి ఉంది అని గుర్తించుకోండి.. అని అధికారులకు హెచ్చరించే దాకా పరిస్థితి వచ్చింది.గత ఎన్నికల సమయంలో ఒక్క అధికారి కూడా టిడిపి మాట వినలేదు. ఎన్ని రకాల ఇబ్బందులు పెట్టారో అంతలా పెట్టారు. ఇప్పుడు అదే అధికారులు వైసీపీకి కూడా ఎదురు తిరిగారు. కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. నెల్లూరు జిల్లా కలెక్టర్ తమకు సహకరించలేదని.. కూటమికి అనుకూలంగా పనిచేసారని సాక్షాత్తు ఆ జిల్లా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎలక్షన్ కమిషన్ మొత్తం టిడిపి కూటమికి బాగా సహకరించిందని నరసరావుపేట వైసీపీ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ తెగ బాధ పడిపోయారు. మంత్రి అంబటి రాంబాబు అయితే తన నియోజకవర్గంలో రెండు చోట్ల రీపోలింగ్ నిర్వహించాలని ఏకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పేర్ని నాని అయితే తెగ బాధ పడిపోయారు. తమ ఫిర్యాదులను పట్టించుకోని ఎలక్షన్ కమిషన్.. టిడిపి కూటమి నేతలు ఇలా అడిగారో లేదో యాక్షన్ లోకి దిగుతున్నారని వాపోయారు.రాష్ట్రంలో శుక్రవారం రెండు ఘటనలు వైసీపీకి కంటిమీద కునుకు లేకుండా చేశాయి.ఒకటి ఏబీ వెంకటేశ్వరరావుకు పోస్టింగ్,రెండు సజ్జల రామకృష్ణారెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు. ఈ రెండు పరిణామాలతో వైసిపికి తత్వం బోధపడింది. పూర్తిస్థాయి క్లారిటీ వచ్చింది. అధికారుల్లో మార్పు, న్యాయస్థానాల తీర్పులు చూసి మైండ్ బ్లాక్ అవుతోంది. ఎక్కడో తేడా కొడుతోంది అన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేవలం నాయకత్వం మేకపోతు గాంభీర్యం చూపిస్తోందని.. సగటు వైసిపి అభిమాని ఒక నిర్ణయానికి వచ్చారు. అయితే సజ్జలపై కేసు నేపథ్యంలో.. రేపు అంటూ ఒకటి ఉంటుందని పేర్ని నాని అధికారులను హెచ్చరించారు. అయితే ఆయనకు తెలియంది కాదు.. రేపు అనేది ఒక క్లారిటీ రావడం వల్లే అధికారుల్లో మార్పు వచ్చిందన్న విషయం ఆయన తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. వరుసగా జరుగుతున్న పరిణామాలు వైసీపీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కనీసం ఈరోజు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల చెల్లుబాటు విషయంలో న్యాయస్థానం ఎటువంటి తీర్పు ఇస్తుందో చూడాలి.

# మన రాష్ట్రంలో. ప్రైవేటు పాఠశాలలకు నిబంధనల ప్రకారమే పర్మిషన్లు ఇస్తున్నారా... ఆఫీసర్ల వారు.

**బాత్రూములు కన్నా చిన్న గదులు లో 50 మందిని విద్యార్థులు పెట్టి చదివించడం...??**

**సరైన ఆట స్థలం సదుపాయం లేకపోవడం..! మీరు ఎవరైనా గమని స్తున్నారా ఆఫీసర్ వారు...??**

**లంచాలకు పాల్పడి, విద్యావ్యవస్థ లుకు పరిమిషన్స్ అమ్ముకోవడం..?? క్షమించరాని నేరం ఆఫీసర్ల వారు గమనించగలరు..**

**ఫీ "జులుం" అరికట్టడంలో విద్యాశాఖ విఫలం.**

**విద్యను వ్యాపారంగా మార్చిన చైతన్య, నారాయణ..**





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 1 జన సముద్రం న్యూస్జీవో నెంబర్ 1,42 ప్రతి పాఠశాలలో అమలు చెయ్యాలని విద్యాశాఖ వారు చర్యలు చేపట్టాలి,అక్షరాలపై లక్షలా వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు, విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రైవేట్ కార్పొరేట్ కాసులకు విద్యాశాఖ అధికారులు అమ్ముడుపోయరని జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ మండిపడ్డారు... గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య కార్యాలయం లో %+=ఙఖీ% ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు రౌండ్ టేబుల్ సమావేశానికి జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సిద్ధిక్ అధ్యక్షత వహించారుఈ సందర్భంగా జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి ఎం ఓబులేసు యాదవ్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు బాబు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏటూరు లోకేష్ పి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ధారా గోపి, పి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపి నాగేంద్ర,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సూర్య వంశీ యాదవ్, ఆర్ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కే భాస్కర్, జి ఆర్ ఎస్ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ వారు మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతి లేకుండా అక్రమ అడ్మిషన్ చేస్తున్న యాజమాన్యాలకి అమ్ముడుపోయిన విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కిన కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాల అమ్మకానికి పెట్టిన ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న కార్పొరేట్ యాజమాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునపే అడ్మిషన్స్ ఫుల్ అయ్యాయని చెప్పడం విడురం అన్నారు ఫీజు నియంత్రణ చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలం అయిందన్నారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాలంటే డిస్టిక్ ఫీ రెగ్యులేషన్ కమిటీ DFRC అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జీవో నెంబర్ 42 ఒక పక్కన చెబుతూ ఉన్న ఆ నిబంధనలో విరుద్ధంగా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారని తెలిపారు యాజమాన్యం 1-1-1994 జీవో నెంబర్ 1 ప్రకారం పాఠశాల యాజమాన్యం ఐదు శాతం లాభాలు మాత్రమే ఆశించి 50% ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాలని జీవో చెబుతున్న జీవో నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అడ్మిషన్ కోసం డొనేషన్లు 3500 నుంచి 6000 వరకు వసూలు చేస్తున్నారన్నారు ఎల్కేజీ విద్యార్థికి 31,000 ఫీజు విద్యార్థి తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో జలగల పిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బాత్రూంలను తలపించే తరగతి గదులు ఉన్న పర్మిషన్ల అర్హత లేని ఉపాధ్యాయులతో నాన్నమైన విద్య అందడం సాధ్యమా అని ప్రశ్నించారు, ఫీజు స్ట్రక్చర్ ను నోటీసు బోర్డులో డిస్ప్లే చేయాలని డిమాండ్ చేశారు యూనిఫామ్స్, బుక్స్, ఇతర మెటీరియల్స్ విద్యాసంస్థలోనే అమ్మకానికి పెట్టిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు వివరిస్తున్నారని మండిపడ్డారు, ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నేతలు సురేంద్ర, పవన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు రౌండ్ టేబుల్ సమావేశంలోని నిర్ణయాలు 1. ఈనెల 6వ తేదీ డీఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన 2. 8వ తేదీ ఆర్ ఐ ఓ కార్యాలయం వద్ద ఆందోళన 3.10న ఆర్జెడి కార్యాలయం వద్ద ఆందోళన 4.12న కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫీసర్ ప్రశ్నించాల్సిన యాజమాన్యం...? నిద్రపోతుంటే విద్యార్థి యూనియన్లు ప్రశ్నించాల్సి వస్తుంది....!! ఎంత దౌర్భాగ్య స్థితిలో మనం ఉన్నామో ఒక్కసారి విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాల్సిన విషయం, ఎంతైనా ఉందని చెప్పుకొచ్చారు.

# ఐదవ సారి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు గెలవాలని చర్చిలో ప్రార్థనలు



చిట్వేల్ జూన్ జనసముద్రం మే 1 చిట్వేల్ మండలంలోని కొరముట్ల శ్రీనివాసులు ఎమ్మెల్యేగా గెలవాలని శని, ఆదివారాల్లో చర్చిలలోప్రార్థనలు.. వివరాల్లోకి వెళితే రైల్వే కోడూరు నియోజకవర్గానికి రెండు దశాబ్దాలుగా ఎదురులేని నాయకుడిగా తిరిగి లేని విజయం సాధిస్తూ వస్తున్నఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు . మరోసారి ప్రజల అండదండనలతో దేవుని ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలవాలని సెవెంత్ డే అడ్మిన్ టెస్ట్ సంస్థ వారు సుమారు 242 ప్రార్థన మందిరాల్లో శనివారం ప్రార్థన చేశారు ముఖ్యమంత్రిగా జగనన్న ప్రజలకు అందజేసిన సంక్షేమం మరియు నియోజకవర్గంలో ప్రతి మనిషి అవసరతను గమనించి ఆ అవసరాన్ని తీర్చే దిశగా ఎమ్మెల్యే కొరముట్ల అడుగులు వేయటం ఆయనకు తిరుగులేని విజయాన్ని అందిస్తుందని చిట్వేల్ మండల సోషల్ మీడియా కన్వీనర్ పంట హరినాథ్ తెలియజేశారు

# ఏపీఎండిసి సంస్థలో.. నారదాసు సుబ్బరాయుడు పదవి విరమణ

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 1 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండిసి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ప్రధాన కార్యదర్శి నారదాసు సుబ్బరాయుడు చలానా పాయింట్ గ్రేడ్ 2 ఉద్యోగి పదవి విరమణ సందర్భంగ యూనియన్ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి యూనియన్ గౌరవాధ్యక్షులు సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు జేఏసీ పోరాట కమిటీ కన్వీనర్ ఆర్ వెంకటేష్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బండారు భాస్కర్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జ్యోతి నాగరాజు పెంచలయ్య ఉదయ్ కుమార్ రాజు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మర్రి శంకరయ్య మావిళ్ళ రాధాకృష్ణ గునుపాటి కేశవులు గల్లా చలపతి మనోహర్ పోరాట కమిటీ  నాయకులు గునిపాటిమని, హరి వర్మ, గుణపాటి రవి రాజారెడ్డి సుబ్బరాజు రమణ మావిళ్ళ శేఖర్ జయశ్రీ ధనలక్ష్మి, లతా మంగంపేట మైనింగ్ వర్కర్స్ యూనియన్ త్రివేణి నాయకులు పుల్లగంటి శ్రీనివాసులు విజయ్ తదితరులు పాల్గొన్నారు  వారు మాట్లాడుతూ నారదాసు సుబ్బరాయుడు 15 సంవత్సరాల క్రితం ఏపీఎండిసి సంస్థకు ఇల్లు భూమి ఇచ్చి త్యాగం చేశారని అవుట్సోర్చ్ ఉద్యోగం ఇచ్చారు తక్కువ వేతనాలతో పనిచేసిన ఔట్సోర్స్ కార్మికులకు రిటైర్మెంట్ లేదని కానీ జేఏసీ పోరాట కమిటీ ఆధ్వర్యంలో పోరాటం చేసి సమాన పనికి సమాన వేతనం ఇప్పించడం జరిగిందన్నారు రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా 60 సంవత్సరాలకు రిటైర్మెంట్ చేయడం అన్యాయం అన్నారు మరో 20 సంవత్సరాలు సర్వీస్ ని కోల్పోయారని ఇటువంటి వారికి సంస్థ లో అన్యాయం జరిగిందని అటువంటి వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు గ్రాడ్యుటి ఈ ఎల్ చట్ట ప్రకారం రావలసిన బెనిఫిట్స్ అందించాలన్నారు సుబ్బరాయుడు గారు సమస్త కోసం సంఘం కోసం బాగా పని చేశారని కొనియాడారు రిటైర్మెంట్ ప్రతి ఉద్యోగికి తప్పదని అయితే ఆ సర్వీసులో ఉద్యోగులు కార్మికులకు ఏం చేసాము అన్నది మాత్రమే గుర్తుంటుందని తెలిపారు అతని సేవ లు సిఐటియు కు అవసరం ఉందని విని యోగించుకుంటుందని తెలిపారు





## తిమ్మయ్య గారి పల్లెలో.. ఆంజనేయస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముక్కా వారి కుటుంబం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 1 జన సముద్రం న్యూస్ రైల్వే కోడూర్ నియోజకవర్గంలో చిట్వేల్ మండలం, తిమ్మయ్య గారి పల్లి,  గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ అభయాంజనేయ స్వామి ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన రైల్వే కోడూరు టిడిపి పార్టీ ఇన్చార్జ్ శ్రీ ముక్కా రూపానంద రెడ్డి వారు మరియు వారి సతీమణి అన్నపూర్ణాదేవి  ముక్కా వరలక్ష్మి , వారి పెద్ద కుమారుడు సాయి విశాల్ రెడ్డి , కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరవ శ్రీధర్ ఈ కార్యక్రమంలో చిట్వేల్ మండలం ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వీర అభిమానులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



## ఘనంగా జరిగిన శిరిగిరిపాడు శ్రీ వీరాంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవాలు



జనసముద్రంన్యూస్, జూన్ 1, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వీరాంజనేయ స్వామి భక్తుల పాలిట కల్పతరువై ఆరోగ్య ప్రదాతగా , సంతాన ప్రదాతగా , కోరిన కోర్కెలు తీరుస్తూ , తన మహిమలతో సర్వత్రా భక్తుల నీరాజనాలు అందుకుంటున్న శ్రీ వీరాంజనేయ స్వామి జయంతి ని  1.6.2024 అనగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు సమీప గ్రామాల నుంచి భారీ సంఖ్యలో తరలి వచ్చారు. స్వామి వారి దర్శనానికి క్యూ లైన్ లో దాదాపు గంట సమయం పడుతుందని భక్తులు చెప్పటం జరిగింది . భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది . ఆలయ సన్నిధిలో హెూమగుండం ఏర్పాటు చేశారు. పూజారులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలైన పులిహోర , పానకం , దద్దోజనం , పాయసం అందజేశారు. భక్తులు అధిక ఎండను సైతం లెక్కచేయకుండా ఎక్కువ సంఖ్యలో తరలి రావడం విశేషం. అయితే ఈ సంవత్సరం జిల్లాలో పోలీసు వారు 144 సెక్షన్ అమలుతో స్వామి వారి మహా అన్నదాన కార్యక్రమం మరియు స్వామి వారి రథోత్సవాన్ని ఆపివేసినట్లు ఆలయ పెద్దలు చెప్పారు.



## యాదాద్రి శ్రీవారికి వైభవంగా నిత్య కళ్యాణం

యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.01)జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు.ఆలయంలోని మహా మండపంలో శనివారం స్వామివారిని అమ్మవార్లను నూతన వస్త్రాలు,పూలతో అలంకరించి,వేదమంత్ర పారాయణంలో ఉదయం 10 గంటల నుంచి మొదలుకొని సుమారు రెండు గంటల పాటు శ్రీవారి కళ్యాణ తంతు నిర్వహించారు.భక్తులు పాల్గొని స్వామివారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు,వడిబియ్యం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు.



## స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.01,భువనగిరి నియో జకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి సమీపంలో ఉన్న స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి పర్వదినం పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు.భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి చేరుకొని క్యూలైన్లలో నిలబడి స్వామివారికి ముక్కులు చెల్లించు కున్నారు. భక్తుల రద్దీ దృశ్య ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాటు చేశారు.

# జూన్ 6న ముచ్చర్ల లో జరుగు పి వై ఎల్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు, కౌన్సిల్ ను జయప్రదం చేయండి

### పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్ ఎన్ వి రాకేష్

కామేపల్లి మండలం జనసముద్రం జూన్ 1:యువత ఎదుర్కొంటున్న సమస్య ప్రధానంగా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నది ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ అని, తన జిల్లా  రాజకీయ శిక్షణ తరగతులను మరియు జనరల్ కౌన్సిల్ లను కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో జూన్ 6  తేదీన జరుగుతున్నాయని సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాటోత్ ప్రేమ్ సింగ్ ఎన్ వి రాకేష్ లు తెలిపారు.స్థానిక కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో జరిగిన సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ తెలంగాణ ప్రజలకు యువకులకు విద్యార్థులకు  మౌలిక సమస్యలు పరిష్కారం చూపడంలో విఫలం చెందిందని అందువలనే గడిచిన ఎన్నికలలో కెసిఆర్ కు తెలంగాణ ప్రజల యువకులు బుద్ధి చెప్పారని వారు అన్నారు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో కాలం గడపకుండా ఇచ్చిన హామీలను అమలకు పూనుకోవాలని అన్నారు  గత పది సంవత్సరాల నుండి నిరుద్యోగులు ఉద్యోగాలు రాక నిరుద్యోగ భృతి లేక దిక్కుతోచని పరిస్థితిలలో కాయ కష్టం చేస్తూ జీవిస్తున్నారని,పని చేద్దామన్న పని దొరకక నానా అవస్థలు పడుతున్నారని,  ఎంతోమంది యువతి యువకులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయి యువత బతకలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి, నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న



ఉద్యోగాలను ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ భృతి 6000 ఇవ్వాలని ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో యువకుల మహిళా విద్యార్థుల వైద్య సమస్యపై పోరాడుతున్న ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు మరియు జనరల్ కౌన్సిల్ ను జూన్ 06 తేదీన ముచ్చర్ల గ్రామంలో నిర్వహిస్తున్నామని ఈ క్లాసులకు జిల్లా నలుమూలల నుంచి 100 మంది ప్రతినిధులు హాజరవుతారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పి వై ఎల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు  మంద సురేష్ భరత్ డివిజన్ నాయకులు ధరణి కృష్ణ రవీందరు కనకరాజు శివలాల్ పాల్గొన్నారు.






## జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 1 జూన్

జూన్ 12 నాటికి బడి బస్సులు భద్రమేనా.. ?నిర్లక్ష్యంగా ప్రైవేట్ స్కూల్ బస్సుల ఫిట్నెస్ చెకప్.!తెలంగాణ రాష్ట్రంలో జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి.కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో గల జమ్మికుంట పట్టణంలో విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలు నెలకొన్నాయి.పలు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే పిల్లలు (విద్యార్థులు) భద్రంగానే వెళ్తున్నారా? బడి బస్సులు ఫిట్నెస్ తోనే నడుపుతున్నారా ? అనే అంశాలపైరవాణా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు స్కూల్స్ ప్రారంభించడానికి ముందే పరీక్షించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.జిల్లాలో ఇప్పటికీ వేకిల్ ఫిట్నెస్ పరీక్షలు ప్రారంభించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అధికారులు సకాలంలో ఫిట్నెస్ టెస్టులు చేయకపోవడంతో స్కూల్ బస్సులు డైరెక్ట్ గానే రోడ్లెక్కనున్నాయి. రవాణా శాఖలో కొంతమంది ఆఫీసర్ల నిర్లక్ష్యం, కొంతమంది అవినీతి విద్యాశాఖ అధికారుల మూలంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు కాలం చెల్లిన బస్సులను నడుపుతున్నాయి.ప్రైవేట్ స్కూల్ బస్సులు అదుపుతప్పి ప్రమాదాలు సంభవించిన సందర్భంలో మాత్రమే రవాణా శాఖ అధికారులు మరియు తల్లిదండ్రులు హడావుడి చేస్తున్నారు.ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలపై రవాణాశాఖ దృష్టి సారించడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. తల్లిదండ్రులు నెలకొకసారి ప్రైవేటు బస్సులలో ప్రయాణించిబస్సు కండిషన్, విద్యార్థుల తరలింపు వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి.క్లీనర్, అటెండర్ ఉన్నారా, లేరా అని నిర్ధారించుకోవాలి.స్కూల్ బస్సు డ్రైవర్లు కచ్చితంగా యూనిఫామ్ ధరించాలి.స్కూల్ బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తీసుకు వెళ్ళవద్దు.డ్రైవర్లు హెవీ మోటారు వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ విధిగా కలిగి ఉండాలి.డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వాడకుండా చూడాలి.ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.60 ఏళ్ళు దాటిన వారిని డ్రైవర్లుగా కొనసాగించవద్దు. ఇవన్నీ ఆయా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తూచ తప్పకుండా పాటించే విధంగా తల్లిదండ్రులు, రవాణా శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి.



## హనుమాన్ జయంతి వేడుకలలో భరత్ ప్రసాద్

వెల్దండ,జూన్,02(జనసముద్రం న్యూస్)హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి  పోతుగంటి భరత ప్రసాద్,కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం భరత్ ప్రసాద్,మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నాను అని అన్నారు  హనుమాన్ దేవాలయాలు లేని గ్రామాలు లేవని ఆ స్వామి వారు ప్రజలకు ఎలాంటి కీడు జరగకుండా భూత ప్రేత పిశాచాలను పారదోలే విందగా ప్రజలకు ధైర్యాన్ని కల్పిస్తారని అన్నారు,ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు..




## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ ప్రారంభం

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:1దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు డివిజన్ స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ ను అధ్యక్షుడు ఎన్ వి టీ, తిమ్మాపురం సింగిల్ విండో చైర్మన్ శ్రీశైలం యాదవ్, తెలంగాణ, ఏపీ చీప్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్, గౌరవ అధ్యక్షులు పంతులాల్ నాయక్  కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు  అనంతరం అధ్యక్షుడు ఎన్ వి టీ మాట్లాడుతూ క్రీడాకారులకు కళాకారులకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ యొక్క డివిజన్ స్థాయి కరాటే బెల్టు టెస్టు కి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, అమ్మాయిలకుఈ యొక్క మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని అన్నారు .అలాగే పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేసినారు. దాదాపు 104 మంది వరకు ఈ యొక్క బెల్ట్ టెస్ట్ లో పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ కోశాధికారి కృష్ణ కిషోర్ కరాటే మాస్టర్ శ్రీను(కోటి డోజోష్) పులి కంటి భాస్కర్, డాన్స్ మాస్టర్ జగన్, రాంబాబు, తాళ్ల సురేష్, సంజయ్, చంద్రకళ ,సైదులు, శ్రీనివాస్, రాము, ఎన్ శైలేష్, మాస్టర్స్ పవన్ కళ్యాణ్ ,బాలు, వెంకట్, సురేష్, ఆకాష్ (మూవీ ఆర్టిస్ట్) ప్రసన్న, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డు 2024

## సెలక్షన్ లెటర్ అందుకున్న చోల్లేటిభాస్కరాచారి



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:1 దేవరకొండ పట్టణంలోని గాంధీ బజార్ చెందిన చోల్లేటి భాస్కరాచారి గతం 45 సంవత్సరాలగా స్వర్ణకారుల సంఘం,బీసీ సంక్షేమ సంఘం , చత్రపతి శివాజీ, వివిధ సామాజిక ఉద్యమంలో సంస్కృత ఉద్యమంలలో ముందుండి అనేక రకముల పదవులు చేస్తూ ప్రజలే నా ఊపిరి అని నిత్యం ప్రజల కోసం ప్రజా ఉద్యమంలో పాల్గొని నిత్యం సమాజ సేవ చేసినందుకుగాను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ మరియు నల్లగొండ జిల్లా సెలెక్టెడ్ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అవార్డును ఎన్నిక చేశారు. ఎన్నిక చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును హైదరాబాద్లోనే బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేల నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డును అందజేయ నున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరవుతారని తెలిపారు. బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని చోల్లేటి భాస్కరాచారి తెలిపారు.



## బడి బాట సన్నాహక సమావేశం

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్:1జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి యందు సన్నాహక సమావేశం ప్రధానోపాధ్యాయులు శ్రీ చేరుపల్లి శ్రీనివాస్ గారు అధ్యక్షన నిర్వహించడం జరినది ఇట్టి సమావేశానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వసుకుల సుమలత గారు పాల్గొన్నారు మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు ఇట్టి సమావేశానికి అధ్యక్షుల వారు మాట్లాడుతూ పాఠశాల అకాడమీక్ విద్యా సంవ్సరానికి బడిబాట కార్యక్రమానికి అందరు బాధ్యతగా తీసుకొని మంచి ప్రణాళికతో నడవాలని అధిక మొత్తంలో అడ్మిషన్ జరగాలని వారు కోరారు ఇట్టి సమావేశానికి పాఠశాల ఉపాధ్యాయులు కొర్ర లోక్యానాయక్, గిరి ,లక్ష్మయ్య, నల్ల నరసింహ, సైదా నాయక్, సీతారాం పాల్గొన్నారు.



## సబ్ జైలును సందర్శించిన జడ్జి:ఎ.జయరాజు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.01,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి లోని సబ్ జైలును సందర్శించిన యాదాద్రి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు.జైల్లోని స్థితిగతులు,ఖైదీలకు అందిస్తున్న వసతులు,న్యాయ సహాయం అంశాలపై సమీక్షించి తగు సూచనలు చేశారు.ఆయనతో పాటు ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ వి.మాధవిలత,జైలు పర్యవేక్షణాధికారి పూర్ణచందర్ పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి

## దేవాలయ చైర్మన్ మేక నరేందర్ రెడ్డి

### రేపాల హనుమంతుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలి -

### స్వామివారినీ అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు

జన సముద్రం న్యూస్ మునగాలసూర్యాపేట జిల్లా మునగాన మండలం పరిధిలోని రేపాల గ్రామంలోని పురాతన ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ చైర్మన్ మేక నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా పంచామృత అభిషేకాలు ఆకు పూజ విశేష అలంకరణ అనుమాన హెూమం పూర్ణా హారతి తీరొక్క పూలతో స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ మేక నరేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా రేపాల 2వ వార్డులోని హనుమాన్ నగర్ లో వేంచేసి ఉన్న ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు .ప్రతి హనుమాన్ జయంతికి భక్తులకు పులిహార దద్దోజనం తీర్థ ప్రసాదాలు కార్యక్రమం చేయడం శుభసూచకమని, అందరూ కలిసిమెలిసి ఐకమత్యంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా భావితరాల వారికి భక్తి మార్గం చూపించిన వారం అవుతామని, హనుమంతుని ఆశీస్సులతో రేపాల గ్రామ ప్రజలందరూ చల్లగా ఉండాలని మేక నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు తాండ్ర అప్పయ్య శాస్త్రి , శంకరా శాస్త్రి , రావు బుచ్చిరెడ్డి (రిటైర్డ్ హెడ్ మాస్టర్) ,చిట్యాల నర్సిరెడ్డి (టీచర్), భక్తులు పెద్దలు పాల్గొన్నారు

# టిఎస్ఆర్టిసి పెట్రోల్ పంప్ లో ఉచిత సేవల నిర్లక్ష్యం

### పెద్దపల్లి జిల్లాలో పెట్రోల్ బంకులపై అధికారులు పర్యవేక్షణ ఎక్కడ?



జనసముద్రం : జూన్ 1 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బస్ స్టేషన్ ముందుగా ఉన్న ఇండియన్ ఆయిల్ టిఎస్ఆర్టిసి పెట్రోల్ పంప్ లో ఉచిత సేవల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. పెట్రోల్ కొట్టించుకొని వెళ్లే ప్రయాణికులకు సంబంధించి ప్రతి పెట్రోల్ పంపు నిర్వహించాల్సిన 6 ఉచిత సేవలలో కొన్ని సేవలు లోపృత పెట్రోల్ పంపు నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా ఏర్పడుతుందని ప్రయాణికుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. 1.స్వచ్ఛమైన త్రాగునీరు ఎట్రోల్ బంకుల వద్ద స్వచ్ఛమైన త్రాగు నీరు అందుబాటులో ఉంచాలి. ఇందుకోసం పెట్రోల్ బంకు నిర్వాహకుడు ఆర్ ఓ యంత్రం వాటర్ కనెక్షన్ స్వయంగా పొందాల్సి ఉంటుంది. కానీ టిఎస్ఆర్టిసి పెట్రోల్ బంక్ లో ఈ సౌకర్యం అందుబాటులో లేదు2.పెట్రోల్ డీజిల్ నాణ్యత ప్రమాణాలు పెట్రోల్ బంకులో పెట్రోల్ , డీజిల్ నాణ్యతను తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉంటుంది. పెట్రోల్ డీజిల్ పరీక్షించే ప్రమాణాలు , పరికరాలు అందుబాటులో లేవు. ఈ కారణంగా పెట్రోల్ డీజిల్ తక్కువ వస్తుందని అనుమానం కూడా వెళ్లడయ్యే అవకాశం ఉంటుంది.3. ప్రథమ చికిత్స కిట్టు ప్రథమ చికిత్స కిట్టు ప్రతి పెట్రోల్ బంకులో అందుబాటులో ఉండాలి. ప్రజలకు అవసరమైన వాటిని ఉపయోగించే వీలు ఉంటుంది. ఈ ప్రథమ చికిత్స కిట్టులో ఆరోగ్యాన్ని రక్షించే మందులు అందుబాటులో ఉండాలి.కానీ ఈ టిఎస్ఆర్టిసి పెట్రోల్ బంక్ లో అసలు ప్రథమ చికిత్స కిట్టు అనేదే లేదు.4. మూత్రశాలలు మరుగుదొడ్లుఈ టిఎస్ఆర్టిసి పెట్రోల్ బంక్ లో మూత్రశాలలు మరుగుదొడ్లు శుభ్రత లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు.కస్టమర్ రైట్స్ బోర్డుఈ టిఎస్ఆర్టిసి పెట్రోల్ పంపులో కస్టమర్ రైట్స్ బోర్డు లేకపోవడంతో వినియోగదారుల హక్కులకు సంబంధించి , ఉచిత సౌకర్యాలకు సంబంధించి ఫిర్యాదు చేయడానికి సేల్స్ ఆఫీసర్ పేరు హెూదా చిరునామా , సెల్ నెంబర్ , రీజినల్ మేనేజర్ చిరునామా వంటివి వాహనాదారులకు తెలిసేలా చేయడం లేదు.గ్రీనరీ లేకపోవడంఈ టిఎస్ఆర్టిసి పెట్రోల్ పంప్ ఆవరణలో ఆహ్లాదకరంగా ఎలాంటి చెట్లు పెంచకపోవడం పచ్చని చెట్ల వాతావరణం లేకపోవడం. పెట్రోల్ బంక్ నిర్వాహకుల నిర్లక్ష్యానికి తార్కాణంఅధికారుల పర్యవేక్షణ లేకపోవడం పెట్రోల్ బంకుల నిర్వాహకులు బంకుల వద్ద వినియోగదారుల హక్కులకు సంబంధించి సౌకర్యాలు కల్పించాలి. అలా కల్పించడం లేదు పెద్దపల్లి జిల్లాలో పెట్రోల్ బంకులపై శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల చమురు మార్కెటింగ్ సంస్థ పర్యవేక్షణ లేకపోవడం వల్ల పెట్రోల్ బంకులలో ఉచిత సేవలు నిర్లక్ష్యం చేస్తూ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి జిల్లా వ్యాప్తంగా ప్రతి పెట్రోల్ బంకును తనిఖీ చేయాలని వాహనదారులు కోరుకుంటున్నారు.





## పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ,కౌంటింగ్ రోజు గొడవలు చేసినా తాట తీస్తాం :- పల్నాడు జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్

జనసముద్రంన్యూస్, జూన్ 1, పల్నాడు జిల్లా.జూన్ ఒకటో తేదీ నుండి 144 సెక్షన్ కఠినంగా అమలు చేస్తాం అని పల్నాడు జిల్లా ఎస్పీ మాలిక గార్గ్ అన్నారు.కౌంటింగ్ సమయం లో ఎవరైనా గొడవలు సృష్టించాలని చూసిన వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపటం జరుగుతుందని, ఎంతటి వారు అయిన సరే ఏ పార్టీ వాళ్ళు అయిన వదిలే ప్రసక్తే లేదని, ఇప్పటికే నరసరావుపేట సబ్ జైల్ నిండి పోయిందని,1200 మంది రౌడి షీట్స్ ఓపెన్ చేయటం జరిగిందని ఎస్పీ మల్లికా గార్గ్ అన్నారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఈ నెల ఒకటో తేదీ నుండి 5వ తేదీ వరకు షాపులు ఎవరూ ఓపెన్ చేయవద్దని చెప్పారు.



## సాతానిగూడెం కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక

కామేపల్లి, జనసముద్రం జున్ 1: మండలంలోని సాతానిగూడెం కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సాతాని గూడెం కాంగ్రెస్ భవనలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు నూతన కమిటీలను నియమించారు. గ్రామ నూతన అధ్యక్షుడిగా సత్తి వీరబాబు, కార్యదర్శిగా బాదావత్ బాబు, ఉపాధ్యక్షులు మామిడాల వెంకయ్య, దుద్దుకూరి నాగేశ్వరరావు , దొడ్డికర్లప్రభుదాస్, భూక్య రెడ్డి నాయక్, బోరి గొర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబానికి పొన్నం యువసేన భరోసా

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్

ఎలుకతుర్తి జోన్ 1 జనసముద్రం న్యూస్ఎల్కతుర్తి మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో శనివారం రోజున మరణించినటువంటి ఉట్కూరి కరుణాకర్ రాములు ఆర్మీ జవాన్ రిటైర్ అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్. ఉట్కూరి రాములు పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి దహన సంస్కారానికి ఆర్థిక సహా అందించిన పొన్నం యువసేన తంగళ్ళపల్లి రమేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలంలోని నిరుపేదల కుటుంబాలకు ఎల్లవేళలా పొన్నం యువసేన అండగా ఉంటుందని చనిపోయిన వారి కుటుంబానికి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మనోజ్ గౌడ్ శ్రీపతి మని కిరణ్ గౌడ్ మారుపాక సందీప్ మామునూరు కళ్యాణ్ జనగాని ప్రణీత్ పెండ్యాల తిరుపతి ఉట్కూరు శ్రీకాంత్ శ్రీపతి మనోజ్ శ్రీపతి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియనీ మహిళా మృతదేహం లాబ్యం

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్ లో ప్రాంతంలో.సంఘటన చోటుచేసుకుందిసమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని పరిశీలించి పోస్ట్మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరాలించారు కేసు. నామెదు చేసుకొని ఇది.హత్యనా ఆత్మహత్యనా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



## వామ్మో.. స్టాక్ మార్కెట్లో క్లెయిమ్ చేయని సొమ్ము ఎన్ని కోట్లుందో తెలుసా?

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపీఎఫ్) వివరాల ప్రకారం.. క్లెయిమ్ చేయని పెట్టుబడులు 2023 మార్చి నాటికి షేర్లలోనే రూ. 25 వేల కోట్లు ఉన్నాయి. అలాగే మ్యూచువల్ ఫండ్స్ లో రూ.35 వేల కోట్లు, ఎల్ఐసీ దగ్గర రూ.21,500 కోట్లు, పీఎఫ్ లో రూ.48 వేల కోట్లు, బ్యాంకులలో రూ.62 వేల కోట్లు ఉన్నట్టు నివేదికలు చెబుతున్నాయి. స్టాక్ మార్కెట్లో క్లెయిమ్ చేయని సొమ్ము ఎన్ని కోట్లుందో తెలుసా?భవిష్యత్తు అవసరాల కోసం ప్రతి ఒక్కరూ వివిధ మార్గాలలో పెట్టుబడులు పెడతారు. బ్యాంకులలో డిపాజిట్లు చేస్తారు. పాలసీలు తీసుకుంటారు. ఇలా ఆర్థిక మార్కెట్ లో వివిధ పద్ధతులలో తమ డబ్బును ఇన్వెస్ట్ చేస్తారు. కొందరు వీటిని సక్రమంగా నిర్వహించి చివరిలో రాబడి పొందుతారు. మరికొందరు మధ్యలోనే వదిలేస్తారు. ఇలా మధ్యలో వదిలేసిన పెట్టుబడులు, బ్యాంకు ఖాతాలు, షేర్లతో పాటు చిరునామా, నామినీ వివరాలు సక్రమంగా లేకపోవడం వల్ల చాలా డబ్బు నిద్రాణ స్థితి (క్లయిమ్ చేయనిది)లో ఉండిపోతోంది.నివేదిక ప్రకారం..ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపీఎఫ్) వివరాల ప్రకారం.. క్లెయిమ్ చేయని పెట్టుబడులు 2023 మార్చి నాటికి షేర్లలోనే రూ. 25 వేల కోట్లు ఉన్నాయి. అలాగే మ్యూచువల్ ఫండ్స్ లో రూ.35 వేల కోట్లు, ఎల్ఐసీ దగ్గర రూ.21,500 కోట్లు, పీఎఫ్ లో రూ.48 వేల కోట్లు, బ్యాంకులలో రూ.62 వేల కోట్లు ఉన్నట్టు నివేదికలు చెబుతున్నాయి.క్లెయిమ్ చేయకపోవడానికి కారణాలు..అవగాహన లేకపోవడం.. ఫైనాన్షియల్ మార్కెట్ లోకి చాలా మంది పెట్టుబడిదారులు వస్తున్నారు. కానీ నిబంధనలపై వారికి పూర్తిస్థాయిలో అవగాహన ఉండడం లేదు. కంపెనీలు, కస్టోడియన్లకు తమ లేటెస్ట్ కాంటాక్ట్ వివరాలను తెలపడం లేదు.చిరునామా మార్పు.. బదిలీలు, కమ్యూనికేషన్ చిరునామాలలో మార్పులు కాంటాక్ట్ కోల్పోవడానికి కారణమవుతున్నాయి. వీటి వల్ల డివిడెండ్ నోటీసులు, ఖాతా స్టేట్మెంట్లు వారికి చేరడం లేదు.పనిచేయని ఖాతాలు.. పెట్టుబడులకు లింక్ చేయబడిన డోర్మాంట్ బ్యాంక్ ఖాతాలు, ఇన్యాక్టివ్ డీమ్యాట్ ఖాతాల వల్ల కొన్ని పెట్టుబడులు క్లెయిమ్ చేసుకోవడం కుదరడం లేదు.పెట్టుబడిదారుల మరణం.. కొందరు పెట్టుబడిదారులకు సరైన వారసత్వ ప్రణాళిక ఉండడం లేదు. తమ పెట్టుబడి విషయాన్ని నామినీలకు తెలియజేయడం లేదు. ఇలాంటి సందర్భాల్లో పెట్టుబడిదారుడు మరణిస్తే, ఆయా పెట్టుబడులు క్లెయిమ్ చేయడం కుదరడం లేదు.ఫిజికల్ షేర్ సర్టిఫికెట్లు.. షేర్ మార్కెట్ లో లావాదేవీలకు డీమ్యాట్ ఖాతా కీలకం. చాలామంది ఇన్వెస్టర్లు తమ పాత ఫిజికల్ షేర్ సర్టిఫికెట్లను కలిగి ఉంటున్నారు. ఈ పద్ధతి క్లెయిమ్ చేయని డివిడెండ్లకు దారి తీస్తుంది.నష్టాలు ఇవే..క్లెయిమ్ చేయని పెట్టుబడులు వల్ల ఇన్వెస్టర్లకు నష్టం కలిగిస్తాయి. అలాగే ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందిగా మారతాయి. నిద్రాణమైన ఖాతాలు వాటిని నిర్వహించే కంపెనీలకు వనరులను దెబ్బతీస్తాయి. తద్వారా మార్కెట్ సామర్థ్యం కూడా దెబ్బతింటుంది.దేనిలో ఎంత ఉందంటే..మ్యూచువల్ ఫండ్స్.. క్లయిమ్ చేయని సొమ్ము 2023 మార్చి నాటికి మ్యూచువల్ ఫండ్స్ లో రూ.35 వేల కోట్లు ఉంది. కొందరు ఇన్వెస్టర్లు చిన్న పెట్టుబడులను మర్చిపోవడం, సిప్ పెట్టుబడులను ఖాతా మూసివేయకుండా ఆపేయ్యడం, నామినీ వివరాలు లేకపోవడం దీనికి కారణం.బీమారంగం.. బీమా రంగం కూడా క్లయిమ్ చేయని పెట్టుబడుల సవాల్ ను ఎదుర్కొంటుంది. పాలసీదారులు తమ చిరునామాలను అప్డేట్ చేయకపోవడం, మెచ్యూరిటీ ప్రయోజనాలపై అవగాహన లేకపోవడం, పాలసీ డాక్యుమెంట్లను పోగొట్టుకోవడం తదితర కారణాలతో ఈ సమస్య ఏర్పడుతోంది.

# నాకు అవసరం లేదు



గతేడాది విమానం చిత్రంతో అలరించిన అనసూయ.. ప్రస్తుతం అల్లు అర్జున్ పుష్ప–2 చిత్రంలో నటిస్తోంది. యాంకర్‌గా కెరీర్ మొదలు పెట్టిన అనసూయ టాలీవుడ్‌లో స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. రంగస్థలం, పుష్ప చిత్రాలు ఆమె కెరీర్‌ను మరో రేంజ్‌కు తీసుకెళ్లాయి. అయితే సోషల్ మీడియాలో ఎప్పుడు యాక్టివ్‌గా ఉండే ముద్దుగుమ్మ.. అప్పుడప్పుడు కాంట్రవర్సీ కామెంట్స్ కూడా చేస్తూ ఉంటుంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన ట్వీట్‌కు అనసూయ తనదైన స్టైల్‌లో స్పందించింది. మీకు, నాకు ఎలాంటి రిలేషన్ లేదంటూనే కాస్తా వ్యంగ్యంగానే ఇచ్చిపడేసింది. ఇంతకీ అసలేం జరిగింది? అనసూయ తన ట్వీట్‌లో రాస్తూ.. 'ఎందుకు కార్తీక్ అస్తమానం నన్ను లాగుతారు. ఎవరు ఏం మాఫియా చేస్తున్నారో నేను ఎప్పుడో చెప్పి చెప్పి వదిలేశాను. అనవసరంగా నేనే హైప్ ఇస్తున్నానని మా వాళ్లు అంటుంటే నిజమేనేమో అని వదిలేశాను. నేను కూడా తెలంగాణ బిడ్డనే. కానీ నాకు సింపతి అక్కర్లేదు. నాకు నా మీద నమ్మకం. నా దేవుడి మీద నమ్మకం. మా అమ్మ, నాన్నలు నాకిచ్చిన విలువలు, పెంపకం నన్ను నా దృష్టిలో ఎప్పుడు దిగజారనివ్వవు. ఇప్పుడు ఈ ట్వీట్‌ను కూడా తమ స్వార్థానికి వాడుకున్న నేను ఆశ్చర్యపోను. కానీ నాకు, వాళ్లకి ఎటువంటి సంబంధం అప్పుడు లేదు.. ఇప్పుడు లేదు.. అన్నట్లు నాకు తెలిసి మీరు, నేను చుట్టాలం అస్సలు కాదండి. సో నేను నీకు ఆంటీ కానేమో.. అయినా ఒకసారి మీ ఇంట్లో అడగండి. మీకు తెలియకుండా ఏమైనా రిలేషన్స్ ఉన్నాయోమో?.. ఎందుకంటే నాకు చుట్టాలైతేనే ఆ పలకరింపులు ఉంటాయని మా పెద్దలు నేర్పించారు. ఏదేమైనా మీరు అంతా మంచే జరగాలి అండి.' అంటూ పోస్ట్ చేసింది.

**అసలేం జరిగిందేంటే..:** తాజాగా ఓ నెటిజన్ విజయ్ దేవరకొండను ఉద్దేశించి ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో అనసూయను ఆంటీ అని ప్రస్తావించాడు. ఇది చూసిన అనసూయ తనదైన స్టైల్లో కౌంటర్ ఇచ్చేసింది. ప్రస్తుతం ఈ టాపిక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**అనసూయ, విజయ్ ఫ్యాన్స్‌కు కోల్డ్ వార్ :** కాగా.. గతంలో సోషల్ మీడియాలో విజయ్ దేవరకొండ ఫ్యాన్స్‌కి తనకు మధ్య జరిగిన ట్విటర్ వార్‌పై కూడా అనసూయ భరద్వాజ్ స్పందించింది. విజయ్ దేవరకొండ డబ్బులిచ్చి మరి నన్ను తిట్టించాడని తెలిసి చాలా బాధ పడ్డానని ఆమె పేర్కొంది. గతంలో విమానం సినిమా సక్సెస్ మీట్‌లో మాట్లాడుతూ.. నాకు పీఆర్ టీమ్ లేదు. ఏదైనా నేనే మాట్లాడుతా.. ట్వీట్స్ కూడా నేనే చేశా. కానీ ఇకపై ఈ వివాదానికి దూరంగా ఉండాలనుకుంటున్నా.. అని అనసూయ చెప్పుకొచ్చింది. కాగా.. గతంలోనే అనసూయ, విజయ్ ఫ్యాన్స్ మధ్య కోల్డ్ వార్ జరిగిన సంగతి తెలిసిందే.

# అక్కడ డిటెక్టివ్‌గా




సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ శృతిహాసన్ సినీ కెరీర్‌ను చూస్తే నటిగా, సంగీత దర్శకురాలిగా, గాయనీగా, గీత రచయితగా తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. 14 ఏళ్ల వయసులోనే తన తండ్రి కమలహాసన్ కథానాయకుడిగా నటించిన హేరామ్ చిత్రంలో బాల నటిగా రంగప్రవేశం చేసిన శృతిహాసన్ ఆ తరువాత లక్ అనే హిందీ చిత్రం ద్వారా కథానాయకిగా పరిచయం అయ్యారు. ఆ తరువాత తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తమిళంలో ఏళాం అరివు (7వ సెన్స్) చిత్రంలో సూర్యకు జంటగా నటించి గుర్తింపు పొందారు. అలా తమిళం, తెలుగు, హిందీ భాషల్లో నటిస్తూ అగ్ర కథానాయకిగా రాణిస్తున్న శృతిహాసన్ ఇప్పుడు హాలీవుడ్ చిత్రంలో నటించే స్థాయికి ఎదిగారు. చైన్నై స్టోరీ అనే అంతర్జాతీయ చిత్రంలో నటిస్తున్నారు. నిజానికి ఈ చిత్రంలో నటించే లక్కీఛాన్స్‌ను నటి సమంత పొందారు. అయితే ఆమె మైయోసిటీస్ అనే అరుదైన వ్యాధికి గురి కావడంతో ఆ అవకాశాన్ని వదులుకున్నారు. దీంతో ఆ అదృష్టం శృతిహాసన్‌ను వరించింది. ఇది అరేంజ్‌మెంట్స్ ఆఫ్ లవ్ అనే హాస్య నవల ఆధారంగా తెరకెక్కుతోంది. ఇందులో శృతిహాసన్ అనూ అనే లేడీ డిటెక్టీవ్‌గా నటిస్తున్నారు. ఈమె ఇప్పుడు ఈ చిత్రం షూటింగ్‌లో పాల్గొంటున్నారు. హాలీవుడ్ చిత్రంలో నటించడం తన మనసుకు ఉత్సాహాన్నిస్తోందని ఆమె పేర్కొన్నారు.

# రామ్‌చరణ్‌కి తాతయ్య



బాలీవుడ్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ తెలుగు సినిమాలకు వరుసగా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా నటిస్తున్న 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో ఓ కీలక పాత్రలో నటిస్తున్న అమితాబ్ తాజాగా మరో తెలుగు మూవీలో నటించేందుకు సుముఖత వ్యక్తం చేశారని ఫిల్మ్‌నగర్ టాక్. అది కూడా హీరో రామ్‌చరణ్‌కి తాతయ్య పాత్ర అని భోగట్టా. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో 'ఆర్‌సీ 16' (వర్కింగ్ టైటిల్) చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ అతి త్వరలోనే ప్రారంభం కానుంది. తాత–మనవడు కాన్సెప్ట్ నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రంలో రామ్‌చరణ్ తాత పాత్ర కోసం అమితాబ్ బచ్చన్‌ని సంప్రదించారట మేకర్స్. 'ఆర్‌సీ 16' కథ, తన పాత్ర నచ్చడంతో ఈ క్యారెక్టర్ చేసేందుకు అమితాబ్ అంగీకరించారని తెలుస్తోంది. అయితే దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# హీరోయిన్ ఎంట్రీ..



'కార్తికేయ 2'తో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ సంపాదించుకున్న నిఖిల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'స్వయంభూ'. ఈ చిత్రం షూటింగ్‌లో జాయిన్ అయ్యారు హీరోయిన్ నభా నటేష్. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త ఓ కథానాయికగా నటిస్తుండగా, నభా నటేష్ కీలకమైన, శక్తివంతమైన పాత్రను పోషిస్తున్నారు. 'ఠాగూర్' మధు సమర్పణలో భువన్, శ్రీకర్ ఈ పాన్ ఇండియా మూవీని నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణలో నభా నటేష్ గురువారం జాయిన్ అయిన విషయాన్ని ప్రకటించి, ఆమె పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. "స్వయంభూ' చిత్రంలో ఓ లెజెండరీ యోధుడిగా నిఖిల్ నటిస్తున్నారు. ఈ పాత్ర కోసం మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీలో ట్రైనింగ్ తీసుకున్నారాయన. నభా నటేష్ పాత్ర కూడా చాలా బాగుంటుంది. ఈ క్యారెక్టర్‌కి తగ్గట్టుగా ఆమె మారిన విధానం అద్భుతం" అన్నారు మేకర్స్. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, సహ నిర్మాతలు: విజయ్ కామిశెట్టి, జీటీ ఆనంద్.